క్లుప్తంగా

పంచాయతీల అభివృద్ధే లక్ష్యం

మహదేవపూర్: గ్రామపంచాయతీల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని జెడ్పీసీఈఓ రఘువరణ్, ఎంపీపీ రాణిభాయి అన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పుస్కరించుకొని జెడ్పీటీసీ అరుణతో కలిసి సోమవారం కేక్‌కట్ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి మంజూరు అవుతున్న ప్రతీ పైసా అభివృద్ధికే వాడాలని అన్నారు. ఎంపీడీఓ రవింద్రనాథ్, స్థానిక సర్పంచ్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

చిట్యాల: మండలంలోని కాల్వపల్లి మానేరు వాగు నుంచి ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. గిద్దెముత్తారం వద్ద తనిఖీ చేస్తుండగా ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు రేగొండ మండల కేంద్రానికి చెందిన ట్రాక్టర్ ఓనర్, డ్రైవర్ పట్టెం శంకర్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది ఏఎస్సై ఈశ్వరయ్య, లాల్‌సింగ్, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు ప్రారంభం



భూపాలపల్లి అర్బన్: టీయుడబ్ల్యూజే (ఐజేయూ) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కేంద్రంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు. వచ్చే నెలలో జిల్లా మహాసభ ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్, సతీష్, మురళి, కుమార్‌యాదవ్, శ్రీనివాస్, మధు, సంతోష్, ప్రభాకర్, సమ్మయ్య, రమేష్ పాల్గొన్నారు.

సెల్ సిగ్నల్స్ లేక ఇబ్బందులు

చిట్యాల: మండలంలోని మారుమూల ప్రాంతాలైన అందుకుతండా, చైన్‌పాక, వెంచరామి, కురుమపల్లి, గిద్దెముత్తారం, కాల్వపల్లి గ్రామాలకు సెల్‌ఫోన్ సిగ్నల్స్ లేక అనేక అవస్తలు పడుతున్నామని ఆయా గ్రామాలకు చెందిన వినియోగదారులు వరంగల్ ఎంపీ దయాకర్‌ను హనుమకొండలోని సోమవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన స్పందించి మీ గ్రామాలకు నూతనంగా టవర్ వేయించి సిగ్నల్స్ వచ్చే విధంగా సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. టేకుమట్ల జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, అందుకుతండా సర్పంచ్ సిద్దంకి భాస్కర్, గ్రామస్తులు రాజు నాయక్, సమ్మయ్య, పల్లె శశిధర్‌రెడ్డి, రాజునాయక్ తదితరులు ఉన్నారు.

నేడు అవగాహన

కాటారం: రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంపై లబ్ధిదారులకు నేడు(మంగళవారం) మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల పశువైద్యాధికారి డాక్టర్ రాకేశ్‌శర్మ తెలిపారు. అవగాహన కార్యక్రమంలో రెండో విడతలో ఉన్న సభ్యుల వివరాలు, డెత్ బెనిఫిషరీస్ వివరాలు వెల్లడించడంతో పాటు కేటాయించినటువంటి అకౌంట్లో డబ్బులు జమ చేయడం ఎలా అనే అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

మహాముత్తారం(మల్హర్): కడుపు నొప్పి భరించలేక వృద్ధుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మల్హర్ మండలం తాడిచర్ల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడిచర్ల గ్రామానికి చెందిన గోడిశల రాజమల్లు(65) అనే వృద్ధుడు కడుపునొప్పి భరించలేక సోమవారం ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుమారుడు సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కొయ్యూర్ ఏఎస్సై కుమారస్వామి తెలిపారు.

వడదెబ్బతో మహిళ మృతి

చిట్యాల: మండలంలోని కాల్వపల్లి గ్రామ శివారులో వడదెబ్బతో మతిస్థిమితం లేని మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని కాల్వపల్లి గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం సర్వారం గ్రామానికి చెందిన శ్రీరాముల కొమురమ్మ(55) భర్తను కోల్పోయి గత పది సంవత్సరాలు అవుతుంది. అప్పటి నుంచి మతిస్థిమితం లేకుండా తిరుగుతుంది. రెండు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిన ఆమె మళ్లి తిరిగి రాలేదు. కాల్వపల్లి శివారు మానేరు వాగు పక్కన చెట్టుక్రింద వడదెబ్బతో మృతి చెంది ఉండడంతో గ్రామస్తులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు విచారణ చేపట్టి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా ఆమె తమ్ముడు మందుల రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ వైద్యం



రేగొండ మండలం తిరుమలగిరిలో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర



చిట్యాల: మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

● ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

టేకుమట్ల(రేగొండ): ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం రేగొండ మండలంలోని తిరుమలగిరిలో రూ.40లక్షల వ్యయంతో రేగొండ మెడికల్ అధికారి హిమబిందు ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్యాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్ల రాణిమధుసూదన్‌రెడ్డి, ఎంపీపీ పున్నం లక్ష్మీరవి, జెడ్పీటీసీ సాయిని విజయముత్యం, రేగొండ సర్పంచ్ ఏడునూతుల నిశీధర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, మోడెం ఉమేష్‌గౌడ్, టౌన్ అధ్యక్షుడు కొలెపాక భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

మొగుళ్లపల్లి: రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు కోర్కిశాల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకర పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. ఎంపీపీ యార సుజాతసంజీవరెడ్డి, తహసీల్దార్ సమ్మయ్య, ఎంపీడీఓ కృష్ణవేణి, జెడ్పీటీసీ జోరుక సదయ్య, వైస్ ఎంపీపీ పోల్నేని రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌లు మోటె ధర్మారావు, నైనకంటి ప్రభాకర్ రెడ్డి, తిరుపతిరావు, ఎంపీటీసీ ఎర్రబెల్లి వనితపున్నంచందర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, పీఏసీఎస్ డైరెక్టర్ గుండారపు తిరుపతి, ఎలేటి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రైడె స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

చిట్యాల: క్రైడె స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని జూకల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థి శాఖమూరి అమర్ గారి ప్రోద్బలంతో క్రైడె వరంగల్ వారి సౌజన్యంతో రూ.5 లక్షల వ్యయంతో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్, స్టేజీ నిర్మాణాన్ని, వాష్ రూముల మరమ్మతులు, క్లాస్ రూమ్, సైన్స్ రూమ్‌కు మెటీరియల్స్ అందజేశారు. ఈ మేరకు సంస్థ అధ్యక్షుడు సీహెచ్ సత్యనారాయణరెడ్డితో కలిసి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వాటిని ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పాఠశాలలపై పూర్వ విద్యార్థుల కృషి ఉండాలని సూచించారు. ఎంపీపీ దావు వినోద, జెడ్పీటీసీ గొర్రె సాగర్, సంస్థ ఉపాధ్యక్షుడు మనోహర్, కోశాధికారి శాఖమూరి అమర్, ఆర్గనైజర్ సెక్రెటరీ రవీందర్, సర్పంచ్ పుట్టపాక మహేందర్, ఎంపీటీసీ తిరుపతి, అమరేందర్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్లు రమేష్, తిరుపతి, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు జగదీశ్వర్, రిటైర్డ్ టీచర్ రాజమౌళి, పూర్వ విద్యార్థులు మహేందర్ రెడ్డి, రవి, చిరంజీవి పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



పంటలను పరిశీలిస్తున్న చందుపట్ల కీర్తిరెడ్డి

టేకుమట్ల(రేగొండ): మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు రేగొండ మండలంలోని పలు గ్రామాల్లోని పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. సోమవారం రేగొండ మండలంలోని పలు గ్రామాల్లో అకాల వర్షాలతో నేల వాలిన పంటలను కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి పంట నష్టరైతులకు పరిహారం అందిస్తామని నమ్మబలికి అందించకపోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడునూతుల నిశీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు లింగంపెల్లి ప్రసాద్‌రావు, బుచ్చిరెడ్డి, విజేందర్, నరేందర్, రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల పుస్తకాల పంపిణీ



కాళేశ్వరం: పుస్తకాలు అందజేస్తున్న సభ్యులు

చిట్యాల: మండలంలోని జూకల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవతరగతి పూర్తి చేసి, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుపేద విద్యార్థులకు బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలను పాఠశాల ఉపాధ్యాయురాలు, ఫౌండేషన్ సభ్యులు మారం స్వరూప ద్వారా సోమవారం అందించారు. నిరుపేదల కోసం ఫౌండేషన్ సభ్యులు ప్రతి నెల తమకి తోచిన సహాయం అందిస్తున్నారని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పులి దేవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధిక, మమత, స్వరూప, వీణావానీ,మాధవి, రంజిత్, రఫీ,యోగానంద,చారి, సాంబారాజులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలోని మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుపేద విద్యార్థులకు బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలను ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పులి దేవేందర్ సోమవారం అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింహాస్వామి, ఉపాధ్యాయులు సంపత్, రవీందర్, సదానందం, మహేష్, పద్మ, ఉమ ఫౌండేషన్ సభ్యులు నాగేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి పూర్తయి పాలిటెక్నిక్ ప్రిపేర్ అవుతున్న నిరుపేద మెరిట్ విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధాయుడు ఆర్ రామ్మూర్తి, సుధాకర్, శ్రీనివాస్, రాజేందర్ పాల్గొన్నారు.

డిప్యూటీ సీఈఓకు సన్మానం



డిప్యుటీ సీఈఓను సన్మానిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

కాటారం: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్బంగా జెడ్పీ డిప్యూటీ సీఈఓ రఘువరన్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఎంపీడీఓ శంకర్ నాయక్, ఎంపీటీసీ రవీందర్‌రావు, ఏపీఓ వెంకన్న, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మొరం అక్రమ తవ్వకాలు



ట్రాక్టర్‌లో మట్టిని నింపుతున్న జేసీబీ

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండల కేంద్రంలోని లంబడికుంటలో కొన్ని రోజులుగా మొరాన్ని తరలిస్తూ కొంత మంది సొమ్ము చేసుకుంటున్నారు. ఇరిగేషన్ భోర్డు అధికారుల అనుమతులు తీసుకోకుండా ఇష్టారీతిన మట్టిని తరలించడంతో సుమారు 8 అడుగుల లోతు గోతులు ఏర్పడుతున్నాయి. మండల కేంద్రం నుంచి నిత్యం వందల సంఖ్యలో మొరం రవాణా చేస్తున్నా ఇరిగేషన్ బోర్డు అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. పెద్ద గోతులు ఏర్పడి వర్షాకాలంలో పశువులు నీళ్ల కోసం వచ్చి పడి మృత్యువాత పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మహిళలకు రక్షణ కరువు



నియామక పత్రం అందజేస్తున్న తిరుపతమ్మ

భూపాలపల్లి రూరల్: దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల మహిళలకు రక్షణ కరువైందని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, భూపాలపల్లి ఇన్‌చార్జ్ తిరుపతమ్మ అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తిరుపతమ్మ మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న దాడులను చూస్తూ ఉన్నాయే తప్పా ఏలాంటి చర్యలు కూడా తీసుకోలేదన్నారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ మండల మహిళ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోమహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, నాయకురాలు అంగోత్ సుగుణ, మహదేవ్‌పూర్ జెడ్పీటీసీ గుడాల అరుణ, పలిమెల ఎంపీపీ బుచ్చక్క, కాటారం ఎంపీటీసీ రాజేశ్వరి పాల్గొన్నారు.

మండల అధ్యక్షుల నియామకం

కాళేశ్వరం/పలిమెల: మహిళా కాంగ్రెస్‌పార్టీ మహదేవపూర్ మండల అధ్యక్షురాలిగా మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ బందెల సత్తమ్మను, పలిమెల మండల అధ్యక్షురాలిగా బుచ్చక్కను నియామించారు. ఈమేరకు ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, శ్రీపాదట్రస్టు చైర్మన్ శ్రీనుబాబుల ఆదేశాలతో కాంగ్రెస్‌పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి నియామక పత్రాన్ని సోమవారం అందజేశారు. వారి వెంట రాష్ట్ర మహిళా కార్యదర్శి తిరుపతమ్మ, మహిళ కార్యదర్శి అంగోతు సుగుణ, మహదేవపూర్ జెడ్పీటీసీ గుడాల అరుణ, మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ, జాడిమహేశ్వరి, స్రవంతి, మమతలు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడపొద్దు



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై

చిట్యాల: మద్యం తాగి రోడ్డుపై వాహనం నడపరాదని ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని చల్లగరిగ గ్రామ శివారులో ఎస్సై వాహనాల తనిఖీ నిర్వహించారు. ప్రతీ వాహనదారుడు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. అలాగే గుర్తుతెలియని వ్యక్తులను వాహనంపై ఎక్కించుకోకూడదని తెలిపారు. ఎవరైన అపచితులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ సిబ్బంది లాల్‌సింగ్, లింగన్న, అస్లాం పాషా, తదితరులు ఉన్నారు.

కేసు నమోదు

కాటారం: మండలంలోని పోతుల్వాయి శివారులోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 257లో అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్న పోతుల్వాయికి చెందిన అబ్దుల్ కలీం అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమిలో ఇంటి నిర్మాణం కొనసాగించడమే కాకుండా అడ్డుకోవడానికి వెళ్లిన వీఆర్‌ఏలను బెదిరిస్తున్నాడని తహసీల్దార్ జివాకర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కలీంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

కాటారం: అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డుల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ అంగన్‌వాడీ టీచర్‌కు సూచించారు. మండలంలోని నస్తూర్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం ఎంపీడీఓ తనిఖీ చేశారు. విద్యార్థుల, టీచర్, సిబ్బంది హాజరుపట్టిక, స్టాక్ వివరాలు, విద్యార్థుల హాజరు, పౌష్టికాహార పంపిణీ వివరాలను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం, కోడిగుడ్లు, పాలు, బాలామృతం క్రమం తప్పకుండా అందించాలని ఆదేశించారు. అనంతరం నస్తూర్‌పల్లిలో నర్సరీని సందర్శించి మొక్కలను పరిశీలించారు. విత్తనాలు మొలకెత్తని బ్యాగుల్లో లోకల్ సీడ్, పూల మొక్కలు, పండ్ల మొక్కలు నాటాలని తెలిపారు. ఉదయం, సాయంత్రం రెండు పూటల మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించాలని పేర్కొన్నారు. ఎంపీడీఓ వెంట ఏపీఓ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి సురేశ్ ఉన్నారు.

జేపీఎస్‌ల డిమాండ్లు నెరవేర్చాలి



భూపాలపల్లి రూరల్: పోస్టు కార్డులతో పంచాయతీ కార్యదర్శులు



కాటారంలో..

భూపాలపల్లి రూరల్: తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాంబాబు, రాములు పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

కాటారం: తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల(జేపీఎస్) సంఘం జిల్లా నాయకుడు బీర్లెళ్లి కరుణాకర్ తెలిపారు. జేపీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మండల కేంద్రంలో పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. తమ డిమాండ్లను పోస్టుకార్డులపై రాసి తపాలశాఖ కార్యాలయంలో పోస్టు చేశారు. అంతకముందు పోస్టు కార్డులు, సమ్మె పత్రాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా కరుణాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల మేరకు తమ ప్రొబేషనరీ కాలం నాలుగేళ్లు ముగిసినప్పటికీ ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయడం లేదన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీపై అవగాహన



మాట్లాడుతున్న అధికారులు

పలిమెల: గొర్రెల పంపిణీ కార్యక్రమంపై మహదేవ్‌పూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పలిమెల, మహదేవ్‌పూర్ మంలాలకు చెందిన లబ్ధిదారులకు, యాదవ సంఘం అధ్యక్షులకు, సర్పంచ్‌లకు ఎంపీపీ కురసం బుచ్చక్క అధ్యక్షతన అధికారులు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా అధికారులు మాట్లాడుతూ.. గొర్ల పంపిణీ కార్యక్రమానికి లబ్ధిదారులు వారి ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు అకౌంట్, కులం సర్టిఫికేట్ జతపర్చి పంచాయతీ కార్యదర్శులకు ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశానికి మండల స్పెషల్ ఆఫీసర్ సుధీర్ కుమార్, ఎంపీడీఓ చల్లా ప్రకాశ్‌రెడ్డి, జిల్లా వెటర్నరీ డాక్టర్, మండల పశు వైద్యాధికారి, సర్పంచ్ బొచ్చు శ్రీనివాస్, యాదవ సంఘం అధ్యక్షుడు మౌతి కిష్టయ్య, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ బహూకరణ



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రిటైర్డ్ హెడ్ మాస్టర్ గందెసిరి రామన్న విద్యార్థుల సౌకర్యార్థం మినరల్ వాటర్ ప్లాంట్‌ను బహూకరించారు. ఈ వాటర్ ప్లాంట్‌ను సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా రామన్న మాట్లాడుతూ.. ఇదే పాఠశాలలో కొన్ని సంవత్సరాలు ప్రధానోపాధ్యాయుడిగా పని చేశానని, వాటర్‌ప్లాంటు బహూకరించడం సంతోషంగా ఉందన్నారు. ఆయన వెంట ఎంపీటీసీ మమత, ఉపసర్పంచ్ పవన్, హెచ్‌ఎం మణిమాల, పీఎస్ హెచ్‌ఎం రామ్మూర్తి, ఎస్‌ఎంసీ చైర్మన్లు రాజబాపు, రమేష్, రిటైర్డు ఉపాధ్యాయులు రాజయ్య, సత్యనారాయణ ఉన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..



మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

మొగుళ్లపల్లి: తనకు ఓటు వేసి గెలిపిస్తే భూపాలపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం సాయంత్రం పెద్ద కోమటిపల్లి, పర్లపల్లి గ్రామాలతో పాటు మొగుళ్లపల్లి మండల కేంద్రంలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. యాత్రలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలతో కూడిన కరపత్రాన్ని ప్రజలకు అందజేశారు. అనంతరం ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు వెలిశాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బెల్ట్ షాపులను బంద్ చేస్తామన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండి సుదర్శన్ గౌడ్, రాజు ఉన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



కాటారం: బెల్లం పానకం పారబోస్తున్న పోలీసులు



మొగుళ్లపల్లిలో..

కాటారం: మండలంలోని పరికిపల్లి, ఆదివారంపేట గ్రామాల్లో నిర్వహిస్తున్న గుడుంబా స్థావరాలపై సోమవారం ఎక్సైజ్ సీఐ ప్రశాంతి ఆధ్వర్యంలో ఎస్సై గంగాధర్, సిబ్బంది దాడులు నిర్వహించారు. గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు సీఐ తెలిపారు. 5 లీటర్ల గుడుంబాను స్వాధీపర్చుకొని సుమారు 300 లీటర్ల బెల్లంపానకంను పారబోసినట్లు పేర్కొన్నారు. గుడుంబా తయారికి పాల్పడుతున్న ఒకరిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. గుడుంబా తయారీ, సరఫరా, విక్రయాలకు పాల్పడితే చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. ఈ దాడుల్లో కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: గుడుంబా స్థావరాలపై దాడులు చేసినట్లు ఎస్సై శ్రీధర్ సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ములకలపల్లి చిన్నవాగు పరిసరాల్లో గుడుంబా కాస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో 500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు వెల్లడించారు.

చలివేంద్రం ప్రారంభం



మజ్జిగ పంపిణీ చేస్తున్న నాయకులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం దేవస్థానం ఆవరణలో ఆలయ అర్చకుడు పనకంటి ఫణీంద్ర శర్మ, ఉద్యోగి రేవెల్లి మహేష్‌ల ఆధ్వర్యంలో భక్తుల సౌకార్యార్థం చలివేంద్రాన్ని దేవస్థాన చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. చలివేంద్రాన్ని ప్రారంభించి భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. వారి వెంట ఈఓ మహేష్, సర్పంచ్ వసంత, ఎంపిటీసీ మమత, ధర్మకర్తలు పాల్గొన్నారు.